# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ సోమవారం, 07 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 344 పేజీలు 08 వెల : 6/-


# కాంగ్రెస్ గ్రూప్ రాజకీయాలకు తెర పడేనా??

## ఖర్గే మందలింపుతో..

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నేతల రాజకీయాలకు దారేటు?
- మల్లికార్జున్ ఖర్గే, కేసి వేణుగోపాల్ సమక్షంలో పొడచూపిన గ్రూపు కుంపటిపై కన్నెర్ర హెచ్చరికలు జారీ
- కాంగ్రెస్ నాయకత్వానికి లాభం చేకూరే నా? కాంగ్రెస్ గాడిలో పడేనా?
- అదను చూసి అసమ్మతి గ్రూప్ నాయకుల నిప్పు రవ్వలు బహిరంగంగా బహిర్గతమౌతాయా?
- అధికారంలోకి తెచ్చిన కాంగ్రెస్ సీనియర్ నేతలను పక్కనపెట్టి, పచ్చ., గులాబీ, జూనియర్ నేతలకు అందలం
- ఆర్ఎస్ఎస్ భావజాలంతో కాంగ్రెస్‌లో కొనసాగుతున్న నేతలతో పొంచి ఉన్న ప్రమాదం?
- కాంగ్రెస్ అధిష్ఠానం మేల్కొని కలప మొక్కలను ఏరివేయకపోతే భవిష్యత్తులో నష్టపోయేది కాంగ్రెస్ పార్టీ?
- ఎల్లో మీడియా, పెయిడ్ బ్యాచ్ మీడియాతో కాంగ్రెస్‌కు పొంచి ఉన్న ప్రమాదం??







టైమ్స్ ఆఫ్ వార్త: ప్రత్యేక ప్రతినిధి

ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కే సి వేణుగోపాల్ సమక్షంలో వెలుగు చూసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల అసమ్మతి, గ్రూపు రాజకీయాలను సహించేది లేదని తేల్చి చెప్పిన వారి సందేశంతో అసమ్మతి ఎమ్మెల్యేల నేతల్లో తాత్కాలికంగా మార్పు కలిగిందా లేక భవిష్యత్తులో వారందరూ అతను చూసి బహిరంగంగా అధిష్టానం పై శృంగభంగంప్రదర్శన జరిపి ఆశ్చర్యపరుస్తారా అని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. 2023 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ పట్ల వ్యతిరేకత, తెలంగాణ రాష్ట్రంలోని ముస్లింలందరూ గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడం, గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో ఆ పార్టీ పట్ల కలిగి ఉన్న వ్యతిరేకత, ప్రజలు ఎమోషనల్ గా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు ఓటు వేయడంతో నాలుగు దశాబ్దాల అనంతరం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ గలిగింది. అంతేగాక అప్పట్లో భిన్న రాజకీయ ధోరణలు, ప్రజల ఆచరణాత్మక అవసరాల కారణాలను గ్రహించిన కమ్యూనిస్టులు, వారి సిద్ధాంతాల కోసం కాకుండా, పదవుల కోసం అధికార పార్టీని కాదని కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యం కావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కొన్ని ప్రాంతాలలో మద్దతు లభించింది తప్ప కాంగ్రెస్ పార్టీకి భావజాలాన్ని దగ్గరకు కాలేకపోయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజా పాలనలో అధికారంలోకి తెచ్చిన సీనియర్ కాంగ్రెస్ నేతలను అధిష్టానం పక్కనపెట్టి ఆర్ఎస్ఎస్ (హిందుత్వ ఆధారిక దృక్పథం కలిగి) వారి పొలిటికల్ డీల్స్, డబ్బుతో గట్టెక్కి అధికార దర్పం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నేతల్లో సంతృప్తి సెగలు గూడు కట్టుకొని సమయం కోసం వేచి చూస్తున్నాయి. భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో వీరితో కాంగ్రెస్ పార్టీకి ప్రమాదం పొంచి ఉన్నట్లు మైనార్టీ, వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ నేతలు భావిస్తున్నారు. బిజెపి భావజాలం కలిగి కాంగ్రెస్ లో కొనసాగుతున్న నేతలను గుర్తించి గట్టిగా ఎదుర్కొనక పోతే తెలంగాణ రాష్ట్రంలో నెలకొని ఉన్న బలమైన కాంగ్రెస్ సెక్యులరిజం ఇమేజ్ ను కాపాడుకోవడం అటు నుంచి, ప్రజల్లో నిలబడి ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంక్ చెదిరిపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ సేఫాలాజిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా ఏఐసీసీ మాణికంఠాగూర్ ను 12 సెప్టెంబర్ 2020 న నియమించింది అతను 24 డిసెంబర్ 2023 వరకు కొనసాగారు, అతనిపై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి పి సి సి అధ్యక్షుడి ఎంపికపై అనేక ఆరోపణలు చేయడమే గాక ఎసిసి దృష్టికి తీసుకెళ్లడంతో, జాతీయ నాయకత్వం దీప్ దాస్ మున్షీ ని పార్టీ ఇన్చార్జిగా నియమించింది, ఆమె కూడా కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడంలో విఫలం కావడమే గాక, ఆమె కూడా కొన్ని పార్టీ నియామకాలలో అవినీతికి పాల్పడు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో అధిష్టానం రంగంలో దిగింది. పార్టీ జాతీయ నాయకుడు, పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి అత్యంత సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పార్టీ ఇంచార్జిగా 15 ఫిబ్రవరి 2025న నియమించింది. గతంలో రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ హాయంలో జరిగిన లోపాలను సరిదిద్దటమే గాక, పార్టీ సీనియర్ నేతలు నెలకొని ఉన్న అపోహలను తొలగించి, పార్టీని గ్రామస్థాయి, మండల, బ్లాక్,

మిగతా 7లో..

## రైతులపై బావబామర్దుల కపట ప్రేమ

- వరి వేస్తే ఉరి అన్నది ఎవరు?
- పంట నష్టపరిహారం ఎప్పుడైనా చెల్లించారా?
- మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్ రావులను నిలదీసిన మంత్రి తుమ్మల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు రైతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. వరి వేస్తే ఉరి అన్నది ఎవరు ? పంటనష్ట పరిహారం ఎప్పుడైనా చెల్లించారా? అని మంత్రి తుమ్మల ఆదివారం ఒక ప్రకటనలో నిలదీశారు. బావబామర్ధుల తీరు చూస్తే వారు తీవ్ర నిరాశ నిస్పృహలో ఉన్నట్లు స్పష్టమవుతుందన్నారు. నిరాధారమైన ఆరోపణలతో వారు రైతాంగాన్ని తప్పుదోవపట్టించే



మిగతా 7లో..

## ఏకలవ్య భవనాన్ని పూర్తి చేయాలి

### జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఏకలవ్య భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం, ఎరుకల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్‌పై కొమురం భీం విగ్రహం వద్ద ఏకలవ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏకలవ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్‌కి రూ. 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎరుకల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి వారి సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేయాలని కోరారు. త్వరలోనే ఏకలవ్య భవనాన్ని పూర్తి చేసే విధంగా రాష్ట్ర



ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా?

- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు హరీశ్ యత్నం
- రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారా?
- రికార్డు స్థాయిలో వరి పంట సాగయింది
- ఇప్పటికైనా అబద్ధాలు మాట్లాడడం మానుకోవాలి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

“అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎసఏ) హెచ్చరించింది. అయినా సరే, కన్నెపల్లి పంప్‌హౌజ్ నుంచి నీటిని ఎత్తిపోయాలని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు పదే పదే మాట్లాడుతున్నారు. దీని వెనుక ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర తప్ప రైతులకు మేలు చేసే ఉద్దేశం లేదు. కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా?” అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పానలనో రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. గతంలో మేడిగడ్డ బ్యారేజీ నుంచి అన్నారం, సుందిళ్ల, అక్కణ్నుంచి ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు మళ్లీ గేట్లు ఎత్తి సముద్రానికి



పంపించి ప్రజాధనాన్ని గోదాట్లో పోసిన విషయం మరిచిపోయారా..? అని ప్రశ్నించారు. సీకెంట్ ఫైల్స్ టెక్నాలజీతో మేడిగడ్డ నిర్మాణం చేపట్టిన విషయాన్ని ఎన్డీఎసఏ తప్పుబట్టిందని తెలిపారు. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను అదే సీకెంట్ ఫైల్స్ పౌండేషన్ టెక్నాలజీతో నిర్మించటంతో ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు. ఎన్డీఎసఏ సలహాలు, సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం హరీశ్ రావుకు అలవాటైపో యిందని, ఇప్పటికైనా అబద్ధాలు మాట్లాడడం మానుకోవాలన్నారు.

మిగతా 7లో..

## కన్నెపల్లి, కల్వకుర్తి నీటి మోటార్ల నడపండి

- లేదంటే రైతులతో కలిసి మేమే ఆన్‌చేస్తాం
- ప్రభుత్వానికి మాజీమంత్రి హరీశ్‌రావు హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కన్నెపల్లి, కల్వకుర్తి నీటి వద్ద మోటార్లను వెంటనే నడపాలనీ, లేదంటే రైతులతో కలిసి తామే వాటిని ఆన్ చేస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకే నీటిని ఎత్తిపోయడం లేదని ఆరోపించారు. నీటి విలువ తెలియని నేతలు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీపై కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందికి గురి చేస్తోందని విమర్శించారు. మేడిగడ్డ నుంచి 73,600 క్యూసెక్కుల ప్రవాహం ఉన్నా ఎందుకు నీటిని ఎత్తి పోయడం లేదని ప్రశ్నించారు. మోటార్లు ఆన్ చేస్తే 15 జిల్లాలకు సాగునీరందుతుందని అన్నారు ఎస్సారెస్పీ కింద పంటలు వేసేందుకు రైతులు ఎదురు చూస్తూన్నారని గుర్తు చేశారు. ”శ్రీశైలానికి వరద వచ్చి 36 రోజులైనా కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయలేదు. రెండు రోజుల్లో శ్రీశైలం గేట్లు ఎత్తే అవకాశం ఉంది. వెంటనే ఆన్ చేస్తారో.. లేదో ప్రభుత్వం ప్రకటించాలి. ఉత్తర తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సాగు, తాగునీటి ఇబ్బంది వచ్చే



అవకాశం ఉంది. వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేయాలి” అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని ఎందుకు మరమ్మ తులు చేయలేదో చెప్పాలని నిలదీశారు. పోలవరంలో డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే అక్కడికి ఎన్‌డీఎస్ఏ ఎందుకు పోలేదు? ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోతే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రం సమర్థిస్తోందని హరీశ్ ఆరోపించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
07-07-2025


## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆదివారం బోధన్ పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం,మారుతి మందిరం, బాలాజీ మందిర్, బ్రాహ్మణ గల్లీలోని విఠలేశ్వరాలయంలో భక్తులు తెల్లవారుజాము నుంచే పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల భజనలు కీర్తనలతో ఆలయాలు మారుమోగాయి.తొలి ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే సర్వశుభలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

# రక్త లాలాజల దానంపై అవగాహన

### ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పండరి శక్తి ఫౌండేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నిజామాబాద్ ధాత్రి ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్తంగా క్యాన్సర్ నివారణ కొరకు రక్త లాలాజల సేకరణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వివేకానంద ఆడ టోరియం గంగస్థాన్ లో జరిగింది. పుష్పలత పవర్ ఈ కార్య క్రమాన్ని స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హాజరై లాలాజలం సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండరి శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకరాలు కుమారి గౌరీ పవర్, రెడ్ క్రాస్ సొసైటీ చేపట్టిన స్టెమ్ సెల్ దానం చేసి ఒక ప్రాణానికి జీవితం ఇచ్చి పనిలో భాగస్వామ్యం అవుదామని ఎమ్మెల్యే అభినందించారు. గౌరవ అతిథులుగా హాజరైన రెడ్ క్రాస్ చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రథమంగా జిల్లాల్లో క్యాన్సర్, తలసీమియా బాధితుల కోసం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఇంకా జిల్లావ్యాప్తంగా లాలాజల సేకరణ కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. ధాత్రి ఫౌండేషన్ ప్రతినిధి రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ ఫౌండేషన్ 6 లక్షల శాంపిల్స్ సేకరించిందని, దీంట్లో 1500 మంది లాలాజల డిఎన్ఏ క్యాన్సర్ బాధితుల సరిపోయిందని, ఇంకా 7000 మంది క్యాన్సర్ బాధితులు రక్త స్టెమ్ సెల్ దానం కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమానికి హాజరైన ప్రతి ఒక్కరు అభినందనీయులని, ప్రతి ఒక్కరు కూడా ముందుకు వచ్చి లాలాజ సేకరణకు అందరికీ అభినందనలు తెలుపుతూ గతంలో బోన్ మారో నుంచి సేకరించి క్యాన్సర్ రోగులకు అందించే వారిని కానీ ప్రస్తుతం బ్లడ్ డొనేషన్ లాగానే తీసుకొని దాంట్లో నుంచి రక్త స్టెల్ సేమ్ మాత్రమే అందిస్తున్నారు. రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోటరాజశేఖర్ మాట్లాడుతూ పండరీ శక్తి ఫౌండేషన్ కుమారి గౌరీ పవర్ వారి కుటుంబంలో క్యాన్సర్ బారిన చని పోవడంతో క్యాన్సర్ పై పోరాటానికి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. మనమందరం కలిసి కట్టుగా ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం, దానం చేసి ఒక ప్రాణానికి జీవితాన్ని ఇచ్చే పనిలో భాగ స్వామ్యం అవుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండే షన్ కుమారి గౌరీ పవర్, ధాత్రి ఫౌండేషన్ రవీంద్రనాథ్, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజశేఖర్, సాయి ప్రసాద్, అధ్య క్షుడు రామకృష్ణ సేవా సమితి కోశాధికారి కలిపే రవీందర్, బంటు రాము, మాజీ కార్పొరేటర్ కృష్ణ పటేల్, బీజే వైఎం చిరం జీవి కల్పే, రాజ్ కుమార్ సుబేదార్, హను మంతరావు పవర్, అశోక్ పవర్,నరసింహ పవర్,100 మంది పాల్గొన్నారు.అర్హులైన 70 మంది నుంచి జల సేకరణ చేశారు.



## సార్వత్రిక సమ్మెకు ప్రజా సంఘాలు ఏఐకేఎంఎస్, పిడిఎస్యు, హెచ్ఆర్ఎఫ్, పివైఎల్ మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 9న జరిగే కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు ప్రజాసంఘాలు ఏఐకేఎంఎస్, పిడిఎస్, హెచ్ఆర్ఎఫ్, పివైఎల్ మద్దతు తెలియ జేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ద్వారక నగర్ ఐఎఫ్టియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు వేల్పూర్ భూమయ్యా, జన్నారపు రాజేశ్వర్, గౌంట్యాల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం తీసుకొస్తున్నారని, కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను, కాల రాస్తున్నారని అన్నారు.హక్కులు చట్టాలు ఉద్యోగ భద్రత కోసం సాగే సార్వత్రిక సమ్మెలో ప్రజాసంఘాలు కూడా పాల్గొని విజయవంతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దాసు, సూర్యశివాజీ, నీలం సాయిబాబా, మల్లికార్జున్, శివకుమార్, గంగాధర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్మికశాఖ జీవో 282 అమలును నిలిపివేయాలి

### టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. నరేందర్, ఎం. సుధాకర్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర కార్మికశాఖ జీవో 282 అమలును నిలిపివేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. నరేందర్, ఎం. సుధాకర్ డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి లోని శ్రామిక్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. నరేందర్, ఎం. సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 5న రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ షాప్స్, ఎస్టాబ్లిష్మెంట్ చట్టంలో సవరణ పేరుతో జీవో 282 ను విడుదల చేసిందన్నారు. వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగులతో, కార్మికులతో రోజుకు 10 గంటలు పనిచేయించుకోవచ్చని, వారానికి 48 గంటలు మించకూడదని, అది దాటితే ఓటి చెల్లించాలని ఈ జీవోలో పేర్కొన్నదన్నారు. అయితే ఈ జీవోలో అస్పష్టత, సందేహాలు ఉన్నాయన్నారు. ఈ జీవోలో ఉన్న అస్పష్టతలపై కార్మిక శాఖ మరింత వివరణను, స్పష్టతను ఇవ్వాలని టియుసిఐ డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మిక శాఖ కార్యాలయంలో రాష్ట్రంలో ఉన్న వ్యాపార వాణిజ్య సంస్థలు ఎన్ని..? కార్మిక శాఖలో వాటి నమోదు జరిగిందా..? అందులో పనిచేస్తున్న సిబ్బందికి చెల్లిస్తున్న వేతనాలు ఎంత..? ప్రతిరోజు పనిగంటలు రికార్డు అవుతుందా..? ఓటి చెల్లిస్తున్నారా..? ఈ వివరాలు కార్మిక శాఖ వద్ద ఉన్నాయా..? అని ప్రశ్నించారు. ఇప్పటికే అనధికారికంగా 10 గంటల చొప్పున పనిచేయిస్తున్న యాజమాన్యాల దగ్గర కార్మికులకు ఓటి ఇప్పించే నిర్దిష్టమైన చర్యలు ఉన్నాయా..? మల్టీ నేషనల్, అతి పెద్ద షాపింగ్ మాల్స్ లో సెక్యూరిటీ గార్డులు, సేల్స్ పర్సన్స్, ఇతర సిబ్బంది రోజంతా నిలబడే పనిచేస్తున్నారని, వీరి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు. కార్మికులకు అందుతున్న సౌకర్యాలు వేతనాలపై కార్మిక శాఖ వద్ద నివేదికలు ఉన్నాయా అని ప్రశ్నించారు. జీవోలో పనిగంటలను పెంచుతూ మాత్రమే పేర్కొన్నారు కానీ కార్మికుల ఉద్యోగ భద్రత, ఆరోగ్య, జీవ భద్రత, తగిన వేతనాలపై స్పష్టత లేదన్నారు. జీవోలో వారి కనీస వేతనం ఎంతో ప్రకటించాలన్నారు. అస్పష్టమైన జీవోవల్ల వాణిజ్య సంస్థలు, యాజమాన్యాలు లాభం పొందుతాయి కానీ, అందులో పని చేసే కార్మికులకు ప్రయోజనం లేదన్నారు. పైగా మరింత శ్రమదోపిడికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి కార్మిక శాఖ జీవోను అభయన్స్ లో పెట్టి కార్మిక సంఘాలతో చర్చ జరపాలని, కార్మిక సంఘాల సందేహాలపై వివరణ ఇచ్చిన తర్వాతే జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజేశ్వర్, జిల్లా నాయకులు పి. సాయన్న తదితరులు పాల్గొన్నారు.



## ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం.

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యం లో డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గం ఇటీవల ఏర్పాటు కావడంతో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మానస, డాక్టర్ తేజస్వీ కళ ఆధ్వర్యంలో ఖలీల్ వాడి లోని ఓ ఆసుపత్రిలో జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని జరుపుకు న్నారు. ఇందులో భాగంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సంగీత, అదేవిధం గా డెంటల్ సర్జన్ డాక్టర్ రహీమున్నీసా వైద్య వృత్తిలో వారు చేస్తున్న సేవలను గుర్తించి ప్రశంసించారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఓ డాక్టర్ స్రవంతి, వైష్ణవి, స్ఫూర్తి, నేహా అగర్వాల్, రాధిక గిల్డా, డాక్టర్ రష్మీ, సులోచన, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నాయక్వాడ్ నరసన్న స్ఫూర్తితో ఐక్య ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కామ్రేడ్ నాయక్వాడ్ నరసన్న స్ఫూర్తితో ఐక్య ప్రజా ఉద్యమాలు నిర్మిద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్ అన్నారు. కామ్రేడ్ నాయక్వాడ్ నర్సయ్య సంస్మరణ సభ నిజామాబాద్ కాలూరు గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరుచూరి శ్రీధర్ మాట్లాడుతూ పేద ప్రజలను దోపిడీ చేసి కార్పొరేట్ పెట్టుబడిదారులకు దేశ వనరులను ప్రభుత్వాలు కట్టబెడుతున్నారని, హక్కుల కోసం, దోపిడీ వ్యవస్థ మార్పు కోసం కామ్రేడ్ నర్సన్న పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి పిలుపునిచ్చారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్యా మాట్లాడుతూ కామ్రేడ్ నరసయ్య రైతులను ఏకం చేసి అనేక రైతంగ ఉద్యమాలు నిర్మించాడని, నిజం సాగర్ ఉద్యమంలో సింగూర్ నీళ్ల కోసం జరిగిన ఉద్యమంలో సారంగపూర్ చక్కర ఫ్యాక్టరీ నీ కాపాడుకోవడం జరిగిన ఉద్యమంలో నర్సన్న ముందున్నాడనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, కాలుర్ గ్రామ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కత్తుల సాయిలు, మల్లేష్, సైదులు, సాయిలు,న్యూడెమోక్రసీ నగర నాయకులు రమేష్, సత్యం, శివకుమార్, మల్లికార్జున్, అన్వేష్, కాలూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## విజయానంద్‌కు ఉత్తమ వైస్ చైర్మన్ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జేసీఐ అలుమ్ని క్లబ్ ద్వారా అందించిన ఉత్తమ సేవలకు గానూ నిజామాబాదు నగరానికి చెందిన జిల్కర్ విజయానంద్ కు ఉత్తమ వైస్ చైర్మన్ అవార్డు దక్కింది. విశాఖపట్నం లోని కాకతీయ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగిన జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ అలుమ్ని క్లబ్స్ సౌత్ కార్నివాల్ లో 2 తెలుగు రాష్ట్రాలతో పాటు 14 రాష్ట్రాలకు చెందిన 18 క్లబ్బులు పాల్గొన్నాయి. తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలతో కూడిన జెసిఐ అలుమ్ని క్లబ్ ఇండియా 12వ జోన్ కు వైస్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న విజయానంద్ కు ఉత్తమ జోన్ వైస్ చైర్మన్ గా జేసీఐ ఇండియా అలుమ్ని క్లబ్ నేషనల్ చైర్మన్ అంజలి బాత్ర గుప్తా, నేషనల్ వైస్ చైర్మన్ జై కుమార్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమం లో నేషనల్ వైస్ చైర్మన్ మనోజ్ టక్కర్, నేషనల్ కోఆర్డినేటర్ జి. వి. ఎన్. రాజు, జోన్ వైస్ చైర్మన్ లు నవీన్, మహేష్, శ్రీనివాస్, జోన్ అధికారులు వినయ్, చైతన్య, సంతోష్ పాల్గొన్నారు.



# పని గంటలు పెంచుతూ తెచ్చిన 282 జీవోను రద్దు చేయాలి

### లేనిపక్షంలో సచివాలయాన్ని ముట్టడిస్తాం
### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పని గంటలు పెంచుతూ తెచ్చిన 282 జీవోను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ కార్యదర్శి తెలంగాణ రాష్ట్రంలో వ్యాపార సముదాయాల్లో పనిగంటలను ఎనిమిది గంటలనుంచి 10 గంటలకు పెంచుతూ జీవో 282 తీసుకొచ్చినందుకు నిరసనగా జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తుంటే బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ఆందోళనకు వెనక్కి తగ్గి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి భయపడుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పనిగంటలను రోజుకు10 గంటలకు పెంచడం అంటే ఈ ప్రభుత్వం కూడా బిజెపి బాటలో నడుస్తుంది అనడానికి నిదర్శనం అన్నారు. కార్మిక సంఘాలుగా జేఏసీ ని ఏర్పాటు చేసి పోరాడుతున్న జేఏసీలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సంఘం ఉండి కూడా పని గంటలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన పనిచేస్తున్నామని, ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రగల్భాలు పలుకుతూ ఆచరణలో యాజమాన్యాలకి అనుకూలంగా చట్టాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. నిన్న దొడ్డిదారిన తెచ్చిన ఈ జీవోను రద్దు చేయకుంటే రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం అవసరమైతే సచివాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అనిల్ ఉపాధ్యక్షుడు చక్రపాణి, భాగ్యలక్ష్మి, కవిత, స్వరూప, స్వప్న, లాయక్, సాయిలు, భానుచందర్, తిరుపతిరెడ్డి, సాయన్న, కైసర్, లక్ష్మణ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (07-07-2025)12345_times of varha main (13-2).qxd 7/7/2025 5:52 AM Page 3

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
07-07-2025


# జాతీయ పునరనిర్మాణం జరుగుతుందనే లక్ష్యంతో శ్యాం ప్రసాద్ జనసంఘ్ స్థాపించారు

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జాతీయ పునరనిర్మాణం జరుగుతుందనే లక్ష్యంతో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ స్థాపించారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు శ్యామ ప్రసాద్ ముఖర్జీ గొప్ప న్యాయవాది, విద్యావేత్త అని 33 ఏళ్ల వయస్సులో కలకత్త యూనివర్సిటీ వీసీ గా పనిచేసారన్నారు. అఖిల భారతీయ హిందూ మహాసభల అధ్యక్షులుగా సేవలందించి భారతదేశ మొదటి వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రిగా దేశానికి సేవలందించారని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం హిందువులలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడం ద్వారా జాతీయ పునరనిర్మాణం జరుగుతుందనే లక్ష్యంతో జనసంఘ్ స్థాపించడం జరిగిందన్నారు. జాతి ఐక్యతను ముప్పుగా భావించే ఆర్టికల్ 370ని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకంచారని అన్నారు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే (ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు) అన్నారు. నరేంద్రమోదీ సైతం ముఖర్జీ ఆశయాలకు, ఆకాంక్షాలకు అనుగుణంగా 370 ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీర్ ను సుందరికరణ చేయడాన్ని మనం చూస్తున్నామన్నారు. పహాల్ గావ్ ఘటనకు దిటుగా ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్ కు తగిన బుద్ది చెప్పడం జరిగిందన్నారు. దేశ భద్రత, సమగ్రత, అభివృద్దె లక్ష్యంగా ముఖర్జీని ఆదర్శంగా తీసుకొని కేంద్రప్రభుత్వం పని చేయడం జరుగుతుందాన్నారు. ముఖర్జీ పార్టీ కోసం అహర్నిశలు శ్రామిస్తూ తన జీవితాన్నే అంకితం చేసి అతని మరణం కూడా నిర్భంధం లోనే ఒక మిస్టరీగా మిగిలిపోయిందని, ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా బలిదాన్ దివస్ జరుపుకు ంటున్నారు. ముఖర్జీ ఆశయ లక్ష్య సాధనకు ప్రతి కార్యకర్త పని చేయాలనీ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శులు న్యాలం రాజు, పోతంకర్ లక్ష్మీనారాయణ, మల్లేష్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్, కస్తూరి కృష్ణ, నారాయణ యాదవ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2 కాయిన్ మింగిన బాలుడు

## వైద్యుల చొరవతో ప్రాణాపాయం నుండి రక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి/లింగంపేట్



లింగంపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఆదివారం ఓ రెండేళ్ల బాలుడు రూ. 2 కాయిన్‌ను పొరపాటున మింగి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. తల్లిదండ్రులు సకాలంలో స్పందించి ఆసుపత్రికి తరలిం చడంతో వైద్యులు చాకచక్యంగా కాయిన్‌ను తొలగించి బాలుడిని కాపాడారు. వివరాల్లోకి వెళ్తే..లింగంపల్లి గ్రామానికి చెందిన బందెల రాజు, సంతోష దంపతుల రెండేళ్ల కుమారుడు తన్వీర్ ఇంట్లో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు రూ. 2 కాయిన్‌ను మింగేశాడు. కాయిన్ గొంతులో ఇరుక్కుపోవడంతో బాలుడు తీవ్రంగా ఇబ్బందిపడటం గమనించిన తల్లిదండ్రులు వెంటనే అప్రమత్తమయ్యారు. వారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా తన్వీర్‌ను కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న వెంటనే వైద్యులు బాలుడి పరిస్థితిని అంచనా వేసి, అత్యవసర చికిత్స అందించారు. గొంతులో ఇరుక్కున్న కాయిన్‌ను అత్యంత నైపుణ్యంగా తొలగించడంలో వైద్యులు విజయం సాధించారు. వైద్యుల సమయస్ఫూర్తి, చాకచక్యం కారణంగా తన్వీర్ ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. తమ కుమారుడు క్షేమంగా ఉండటంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించారు.

# డివైఎస్ఓ కు శుభాకాంక్షలు తెలిపిన మహిళ ఫిజికల్ డైరెక్టర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ బి. పవన్ కుమార్ క్రీడల శాఖ అధికారిగా అదన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ మహిళ ఫిజికల్ డైరెక్టర్లు ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ లోని డివైఎస్ఓ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి స్వీట్లు తినిపించి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు అనురాధ, కవిత, అనిత, సుజాత, కల్పన తదితరులు ఉన్నారు.

# ప్రపంచ క్రీడల్లో మహమ్మద్ బాబాకు మరో బ్రాంజ్ మెడల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్






ప్రపంచ పోలీసు క్రీడల్లో నిజామాబాద్ జిల్లాకు చెందిన మహమ్మద్ బాబా మరో బ్రాంజ్ మెడల్ సొంతం చేసుకున్నాడు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా లోని బర్మింగ్ హం అలభమాలో - 2025 వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ నిర్వహిస్తున్నారు. కామారెడ్డి జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న బాబా తొలుత షార్ట్ పుట్ లో బ్రాంజ్ మెడల్ సాధించిన విషయం తెలిసిందే. అనంతరం జరిగిన 110 మీటర్ల హర్డిల్స్ లో సైతం మొహమ్మద్ బాబా మరో బ్రాంజ్ మెడల్ సొంతం చేసుకున్నాడు. ఇదిలా ఉండగా భారతదేశం నుంచి ప్రాతినిధ్యం వహించిన వారిలో తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి. కృష్ణారావు 50 ఏళ్ల పై కేటగిరిలో వాటర్ స్పోర్ట్స్ ఇండోర్ రోయింగ్ 500 మీటర్ల, 2000 మీటర్ల విభాగాల్లో ఈ రెండు అంశాల్లో గోల్డ్ మెడల్స్ సాధించడం విశేషం. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన పోలీసులను పలువురు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# విఠలేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పవిత్ర తొలి ఏకాదశి సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నామ్ దేవాడలోని విఠలేశ్వర్ ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా విఠల రుక్మిణీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి హారతులు సమర్పించారు. ఆలయ పూజారుల చేతుల మీదుగా ఆయనకు పూర్ణకుంభ స్వాగతం నిర్వహించి ఆలయ కమిటీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి ఈ మొదటి పండుగ హిందువులకు ప్రత్యేకమైందని అన్నారు. విష్ణు మూర్తి కృపతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ముఖ్యంగా రైతులకు తొలకరి వానలు కురిసే ఈ సమయంలో అనువైన వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎర్రం సుదీర్, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను స్వయం సహాయక బృందాలు సద్వినియోగం చేసుకోవాలి

## బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలి

## మహిళలు ఆస్తుల కల్పనకు కృషి చేయాలి

## సెర్ప్ సిసి గోలి కొమురయ్య, బ్యాంక్ మేనేజర్ సౌజన్య

వర్ధన్నపేట,జూన్6,టైమ్స్ ఆఫ్ వార్త:



మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలు పొంది, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, ఆస్తుల కల్పనకు కృషి చేయాలని అందుకు వీవోఏలు శ్రద్ధ చూపాలని టీజీబి బ్యాంక్ ఇల్లంద మేనేజర్ బి.సౌజన్య, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్యలు అన్నారు. ఆదివారం ఇల్లందలో సిబిఆర్ఎం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని, మాట్లాడుతూ... బ్యాంకు ద్వారా రుణాలు పొందిన సంఘాల సభ్యులు నిర్ణీత వాయిదాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. నెలసరి సమావేశాలలోనే వాయిదాలు చెల్లించేలా వివోఏలు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ప్రత్యేక రుణాలతో మరింత ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ధనలక్ష్మి, వివో ప్రతినిధులు, వివోఏలు పాల్గొన్నారు.

# "శాంతాబాయి కుటుంబానికి తోడ్పాటు"

## వృద్ధురాలి దైన్య స్థితిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## సీ.ఎం ఆదేశాల మేరకు సహాయ సహకారాలు అందించేలా ఏర్పాట్లు

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన 81 సంవత్సరాల వృద్ధురాలు సబ్బని శాంతాబాయి, ఆమె ముగ్గురు కుమారులు చంద్రమోహన్, హరిచరణ్, సాయిరాంలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బాధిత కుటుంబానికి వారు కోరిన రీతిలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పుట్టుకతోనే అంధులుగా జన్మించిన ముగ్గురు కుమారులకు సపర్యలు చేయడానికి వృద్ధురాలు శాంతాబాయి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవీయ కోణంలో స్పందిస్తూ, శాంతాబాయి కుటుంబానికి అవసరమైన తోడ్పాటును అందించాల్సిందిగా ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని జిల్లా అధికారులతో కూడిన బృందం ఆదివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారని అన్నారు. ప్రభుత్వం తరపున శాంతాబాయికి వృద్ధాప్య పెన్షన్, ఆమె ముగ్గురు కుమారులకు దివ్యాంగుల పెన్షన్ వస్తోందని వెల్లడించారు. శాంతాబాయి కుటుంబం ముందుకు వస్తే, ప్రభుత్వ భాగస్వామ్యంతో డిచ్ పల్లి మండలం రాంపూర్ లో అన్ని వసతులతో కొనసాగుతున్న వృద్ధాశ్రమంలో చేర్పించి తగిన సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. స్వగ్రామంలోనే ఉండాలని వారు కోరుకుంటే స్థానికంగానే వారికి అవసరమైన సదుపాయాలు, సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులతో చర్చించామని, బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచేలా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.

# ఇన్నర్ వీల్ క్లబ్‌ల ఐఎస్ఓలుగా సుజాత, స్రవంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సమాజ సేవా కార్యక్రమాల్లో అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఇన్నర్ వీల్ క్లబ్ ల ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్లుగా సుజాత పాండు, డాక్టర్ స్రవంతి చిద్రవార్ ఎన్నికయ్యారు. ఇదివరకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలుగా సుజాత పాండు, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షురాలుగా డాక్టర్ స్రవంతి వ్యవహరించారు. అయితే వీరు ఈ ఏడాదికి గాను నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు క్లబ్ ల బలోపేతానికి సలహా సూచనలను ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా వీరు తమ క్లబ్ ల ఫ్లాగ్ లను ఎక్స్చేంజ్ చేసుకున్నారు. నూతనంగా ఐఎస్ఓలుగా ఎన్నికైన వీరిని క్లబ్ సభ్యులు అభినందించారు.

# స్పందించిన నాగులవంచ కరెంట్ సిబ్బంది


టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ రైల్వే కాలనీలో రాత్రి 10 గంటల సమయంలో దాదాపు నాలుగు స్తంభాల వద్ద కరెంటు వైర్లు తెగి రోడ్డుమీద పడ్డాయి .కాలనీ వాసులు వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేసినారు. వెంటనే స్పందించిన నాగులవంచ కరెంట్ సిబ్బంది వైర్లను సరి చేసినారు.

# నేడుపెద్ద మల్లారెడ్డిలో ఘనంగా మొహర్రం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఆదివారం కులమతాలకు అతీతంగా సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులందరూ కలిసి, ఎంతో భక్తిశ్రద్ధలతో మొహరం పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అద్భుతమైన మత సామరస్యం గ్రామాన్ని ఆదర్శంగా నిలబెట్టిందని వారు పేర్కొన్నారు. పెద్ద మల్లారెడ్డి గ్రామ ప్రజలు కాశీందుల పీర్ల పట్ల అపారమైన విశ్వాసం కలిగి ఉన్నారు. ఈ పీర్లను మొక్కుకుంటే కోరికలు నెరవేరుతాయని వారి ప్రగాఢ నమ్మకం అని,అందుకే ప్రతి సంవత్సరం, మొహరం సందర్భంగా ఆదివారం కాశీందుల పీర్ల సవారిని అత్యంత వైభవంగా నిర్వహిస్తాము అని తెలిపారు. కామారెడ్డిజిల్లాల్లో పలు గ్రామాలలో మొహరం పండగను ప్రత్యేకంగా, భక్తిశ్రద్ధలతో జరుగుతుందని గ్రామస్తులు సగర్వంగా చెబుతున్నారు. ఈ వేడుకలు పెద్ద మల్లారెడ్డి గ్రామం యొక్క గొప్ప సంస్కృతిని, ప్రజల ఐక్యతను మరోసారి చాటిచెప్పాయి. ఈ కార్యక్రమం లో భక్తులు, పరిసరాల గ్రామాల ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొంటారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
07-07-2025
4

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్

## డాక్టర్ రవి ప్రసాద్ ఏ డి, ఏ వి యం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో జంతువుల నుండి మనుషులకు సంక్రమించే భయంకరమైన వ్యాధులు రాకుండా ఉండెందుకు వాటికి టీకాలు వేయించాలని డా " రవి ప్రసాద్, ఏడి , ఏ వి హెచ్ , తుంగతుర్తి సూచించారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం జులై 6వ తేది సందర్భంగా తుంగతుర్తి ప్రాంతీయ వైద్యశా లలో ఉచితంగా రానిస్ వ్యాది నివారణ టీకాలు వేయడం జరిగినది. మొత్తం 28 పెంపుడు శునకాలకి రాబీస్ వాది నివారని టీకాలు వేయడం జరిగినది. జూనోసిస్ అనగా జంతువుల నుండి మనుషులకి సంక్రమించే వ్యాధులు జులై 6వ తేదీ 1885 నాడు లూ యిస్ పాశ్చర్ కుక్క కాటకి గూరి అయిన వ్యక్తికి విజయవంతగా రానిన్ టీకాని ఇచ్చాడు. అందుకని జూలై 6వ రోజుని ప్రతి సంవత్సరం ప్రపంచ జూనోసిన్ దినోత్సవం గా జరుపుకుంటమన్నారు. జూనోటిక్ వ్యాదులలో ముఖ్యమైనవి కుక్కల నుండి మనుషులకు సోకేవి రెబోస్, హైడాటిటోసిన్, గెదెలు, ఆవుల పాల నుండి (బ్రుసెల్లోసిస్ )వాటి చర్మాలు, కొమ్ముల ద్వారా దమ్మ రోగం, ఎలుకల నుండి లెప్టోస్పైరోసిస్ పందుల మీద వాలె దోమల ధ్వారా మెదడు వాపు, పక్షుల నుండి ఇన్ఫ్లుయంజ తామర, సిట్టకొసిస్ వంటి వ్యాదులు వ్యాప్తి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాదికారి డా"ఎ.నరేష్,బుచ్చి బాబు, మరియు గోపాలమిత్ర, శ్రీనివాస్ రెడ్డి', వి ఏ , విజయ్, డి ఎస్ బుచ్చి బాబు, పెంపుడు శునకల పెంపకదారులు తిరుమలప్రగాడ కిషన్ రావు , నవిన్, కిరణ్, రవిశాస్త్రి, పెండెం రాంముర్తి, సురేందర్ రావు, దామెదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలకు పౌష్టికహారం అందించాలి

## -ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూర్ మండల కేంద్రంలో గల అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిఅంగన్వాడి పిల్లలకు పౌష్టికహారం అందించాలి బిక్కనూర్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి సూచించారు. శనివారం పాలు అంగన్వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం ద్వారా పిల్లలకు అందిస్తున్న పౌష్టికహా రం వివరాలను అంగన్వాడి టీచర్లు ను,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# గాంధారి మండలంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో ప్రజలు తొలి ఏకాదశిని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన ఈ రోజున ఉపవాస దీక్షలు చేపట్టి, స్వామివారిని దర్శించుకోవడం ద్వారా సకల పాపాలు తొలగిపోయి, శుభాలు కలుగుతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ ఏకాదశి నుంచే చాతుర్మాస దీక్షలు ప్రారంభమవుతాయి కాబట్టి దీనికి మరింత ప్రాముఖ్యత ఉంది. మండలంలోని అన్ని దేవాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు జరిగాయి. భక్తులు తమ ఇళ్ల వద్ద కూడా విష్ణుమూర్తి చిత్రపటాలను పూలతో అలంకరించి, దీపారాధన చేసి, ఏకాదశి వ్రతాన్ని ఆచరించారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మది నం సందర్భంగా ఆదివారం పిట్లం మండలం చిన్న కొడప్గల్ గ్రామంలోని రామేశ్వర ఆలయంలో శివుడికి అభిషేకం చేసి ప్రత్యేక పూజ లలో పాల్గొన్న జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు వారి సతీమణి తోట అర్చన . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జుక్కల్ నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన కార్యకర్తలు,అభిమానులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు జన్మదినం సందర్భంగా..పిట్లం మండలం చిల్లర్గి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో చిల్లర్గి గ్రామ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులురక్తదానంచేశారు..ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. రక్తదానం చేసిన వారినిఅభినందించారు. అనంతరం పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు, పాల్గొన్నారు.

# టపాకాన లావణ్య కుటుంబానికి రూ.5000ల ఆర్ధిక సాయం

## అందించిన బిజెపి నేత ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని కామ్ షెట్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద టపాకాన లావణ్య అనారోగ్యం కారణంగా హఠాన్మరణం చెందారు. ఈ విషయాన్ని బిజెపి కామారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు చొరవ తీసుకొని బాన్సువాడ బిజెపి నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ దృష్టికితీసుకెళ్లారు. విషయాన్ని తెలుసుకున్న శశాంక్ వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం సున్నం సాయిలు చేతుల మీదుగా అందించారు. దీంతోపాటు కామారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ తృప్తి శివప్రసాద్ అంత్యక్రియలకు అవసరమైన సామాగ్రినిఉచితంగాఅందించారు. ఆర్థికసహకారంఅందించినందుకుగాను మృతురాలి కుటుంబ సభ్యులు కోనేరు శశాంక్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు అనుసూరి శ్రీనివాస్, గొడిసెల యాదగిరి గౌడ్, అరిగె నారాయణ, గంగాధర్ గుప్త, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# చింతకాని మండల టిడిపి కమిటీ పరామర్శలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఆదివారం నాడు చిన్న మండవ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడు పరస గాని బసవయ్య క్యాన్సర్ వ్యాధితో మరణించినాడు. వారి భౌతిక కాయాన్ని సందర్శించి వారికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేయడం జరిగినది. అలాగే చిన్న మండవ గ్రామంలో గత మూడు రోజుల క్రితం మున్నేరు వరదలో ప్రమాదవశాత్తుపడి మృతి చెందిన ఇద్దరు యువకులు కాసి మల్ల నాగ గోపి. కాశీ మల్ల నందకిషోర్లా కుటుంబాన్ని వారి తల్లిదండ్రులను పరామర్శించి ఇద్దరు యువకులు మృతి పట్ల తీవ్ర విచార వ్యక్తం చేసి వారికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మేడా త్రివేణి ,గ్రామ టిడిపి అధ్యక్షులు పరస గాని గోపి, పరస గాని తిరుపతిరావు, దాసరి లక్ష్మీనరసయ్య తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదినం సందర్భంగా ఆదివారం నాడు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అభిమాని కోడ్చిరా దత్త గౌడ్ నిజామాబాద్ జిల్లా చింతకుంట గ్రామంలో గల అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కి జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు..అన్న ప్రసాద వితరణ సమర్పకులు కోడ్చిరా దత్త గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు, తదితరులు ,పాల్గొన్నారు.

# భక్తులకు ఉచితంగా అరటి పండ్లు, వాటర్ బాటిల్లు వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

లైన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు తొలి ఏకాదశి పండగ సందర్భంగా బోధన్ ,కోటగిరిమండలం,పోతంగల్ మండలం పరిసర గ్రామాల నుండి బైరాపూర్ విఠలేశ్వర మందిరానికి పాదయాత్రగా వెళ్లుచున్న భక్తులకు అరటి పండ్లు పాలు వాటర్ బాటిల్ లను అందజేయడం జరిగింది కొత్తగ లైన్స్ క్లబ్ లో జాయిన్ అయినా కిరణ్ , లయన్ ప్రెసిడెంట్ సితాలే రమేష్ డాక్టర్ వీరిద్దరూ వీటిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ బీర్కూర్ జోన్ చైర్మన్ లయన్ కొట్టూరి సంతోష్ కుమార్ గుప్తా, కల్లూరు సర్పంచ్ లింగప్ప పటేల్ , విజయేందర్ రెడ్డి, లయన్ కార్తీక్ పాల్గొనడం జరిగింది .

# సర్వ శిక్ష విద్యా కేంద్రం స్కూల్ విద్యార్థిని ప్రతిభ



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి/ సదాశివనగర్

హనుమకొండలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అథెటిక్స్ స్టేట్ లెవెల్ స్టాండింగ్ జంపింగ్ సెలక్షన్స్ లో భాగంగా కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రైవేట్ పాఠశాల సర్వ శిక్ష విద్య కేంద్ర స్కూల్ విద్యార్థిని డి .ధనశ్రీ సెకండ్ రావడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ హరీష్ గౌడ్, పిఈటి. కె. శివకుమార్ పాఠశాల యజమాన్యం అభినందించారు.

# అల్పపీడన ద్రోణి ప్రభావం.. తెలంగాణలో 3 రోజులపాటు వర్షాలు

హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణితో రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మరో రెండు రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ బృందం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ బృందంఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుశేగం భూమయ్య మాదిగ మాట్లాడుతూ తోట లక్ష్మీ కాంతారావు మీ జీవితంలో ని ఈ ప్రత్యేకమైన రోజు... అద్భుతమైన క్షణలతో నిండిపోవాలని ఆనందంగా జీవించాలని కోరుకుంటూ... ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుసేగం భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సింగం కాశీరం, పిట్లం మండల అధ్యక్షులు మైపాల్, పెద్ద కోడప్గ్ గల్ మండల అధ్యక్షులు సర్వ గల రవీందర్, జుక్కల్ మండలం అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి, సాయి లు, సాయిలు, రాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి గ్రామంలో గల తెలంగాణ మినీ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మేర యూవ భారత్ ,సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మై భారత్ వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ అఖండ భరతభూమి కోసం ప్రాణాలర్పించిన మహా నేత జయంతి సందర్భంగా బాలికలకు చిత్రలేఖన పోటీలు, క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రయదర్శిని, కల్యాణి,సునీత తదితరులు పాల్గొన్నారు.

# 8న రాష్ట్రమంతట బంజారాలు శీతల పండుగను నిర్వహించాలి

## ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బోడ లక్ష్మణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

లంబాడిల సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే శీతల పండుగను లంబాడ సోదరులందరూ జూలై 8 తేదీన మంగళవారం నాడు జరుపుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి ( నంగారాబేరి ) ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ కోరారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ఎల్ హెచ్ పి జిల్లా కమిటీ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ బోడ లక్ష్మణ్ నాయక్, జిల్లా అధ్యక్షులు అంగోత్ చందులాల్ మాట్లాడుతూ... యావత్ లంబాడి జాతి ఐక్యతను చాటేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలందరూ ఒకేరోజు శీతల పండుగ జరుపుకోవడం ద్వారా మన యొక్క జాతి ఐక్యతను నిలబెట్టాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం లంబాడీల పండుగ అయిన సీతల పండుగను గుర్తించి జులై 8న ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అజ్మీర శ్రీనివాస్ నాయక్,బానోత్ పవన్ నాయక్,భూక్యా రమేష్ నాయక్,మూడు రవీ నాయక్, అజ్మీర వెంకన్న నాయక్,తదితరులు పాల్గొన్నారు.





since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
07-07-2025
5

# త్యాగనిరతికీ ప్రతీక మొహర్రం పండుగ





## మందమర్రిలో నేడు 10వ మొహర్రం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

ముస్లింలు పవిత్రంగా జరుపుకునే పండుగ అయిన మొహర్రం వాస్తవానికి ఇస్లాం నెల. ఈ నెలలో పదవ రోజుకు ఎంతో ప్రాముఖ్యత కలదు. ఈరోజు మహమ్మద్ ప్రవక్త మనవడైన హజరత్ ఇమామ్ హుస్సేన్ ఇస్లాం మత సంరక్షణ కొరకు శత్రువుల చేతిలో వీర మరణం పొందిన రోజు. హిందూ,ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో కలిసి మెలసి జరుపుకునే పండుగలలో మొహర్రం ఒకటి. హిందూ,ముస్లింలు భేషజాలు లేకుండా అందరూ కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఇమామ్ హస్సేన్, ఇమామ్ హుస్సేన్ లను కొలుస్తూ మొహర్రం జరుపుకోవడం విశేషం. పది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ సందర్భంగా ఇస్లాంకు సంబంధించిన ప్రవచనాలు, మహమ్మద్ ప్రవక్త ప్రబోధాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో మొహర్రం ను నిర్వహించుకుంటారు. నగరాలు, పట్టణాలు,గ్రామాల్లో చిన్న,పెద్ద అని తేడా లేకుండా పెద్ద ఎత్తున హసేన్,హుస్సేన్ లకు గుర్తుగా ప్రతిమలను (పంజా) నిలిపి షర్బత్,మలిదాలతో వారిని కొలిచి, వారి ప్రతిమలను అందంగా ముస్తాబు చేసి, వాడవాడలో ఊరేగిస్తూ,సంతాపం వ్యక్తం చేయడం ఆనవాయితీగా వస్తుంది. మందమర్రి పట్టణం లో నేడు మొహర్రం పర్వదిన నేపథ్యంలో ప్రత్యేక కథనం.. వాస్తవంగా మొహర్రం అనేది పండుగ పేరు కాదు, ఇస్లాం క్యాలెండర్ తొలి మాసాన్ని మొహర్రం నెలగా పిలుస్తారు. మొహర్రం నెల పదవ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉందని ముస్లిం మత గురువులు చెబుతుంటారు. మొహర్రం నెల 10వ రోజు మహమ్మద్ ప్రవక్త కుమార్తె, అల్లుడు బీబీ ఫాతిమా-హజ్రత్ మౌలాలీ ల కుమారుడు మహమ్మద్ హుస్సేన్ శత్రువుల చేతిలో వీరమరణం పొందాడని, ఆయన త్యాగానికి ప్రతికగా ఇస్లాం క్యాలెండర్ లోని మొదటి నెల మొదటి పది రోజులను సంతాప దినాలుగా నిర్వహించడం జరుగుతుంది ఇస్లాం మత పెద్దల కథనం. దీని ప్రకారం ఇరాక్ లోని కర్బలా అను ప్రాంతంలో మహమ్మద్ ప్రవక్త మనవడైన ఇమామ్ హుస్సేన్ కు యాజీద్ తెగతో జరిగిన యుద్ధంలో దొంగ దెబ్బతో ఆయన ప్రాణాలను బలి కొంటారు. ఆయనతో పాటు సుమారు 72 మంది మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారు అమరులవుతారు. ఇస్లాం మతం ఉనికికి భంగం వాటిల్లకుండా పోరాడుతున్న ఇమామ్ హుస్సేన్ ను మోసంతో, దొంగ దెబ్బ తీసి హతమార్చడాని జీర్ణించుకోలేని ప్రజలు తమ గుండెలపై చేతులతో బాదుకుంటూ, బిగ్గరగా ఏడుస్తూ, నిప్పుల పై నడిచి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అప్పటినుండి ప్రారంభమైన సంప్రదాయం ఇప్పటి వరకు అలానే కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా మరోవైపు



మహమ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వ్యక్తులు అమరులైన వారి మృతికి సంతాపంగా అరబ్ వాసులు మొహర్రం నెల 9,10 రోజుల్లో ఆసుర ఉపవాస దీక్షను పాటిస్తారు. ఈ సాంప్రదాయం సైతం నేటికీ కొనసాగుతుంది. మొహర్రం నెలలోని ఈ ఉపవాస దీక్షను పాటించడం ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ సంతాప దినాలలో ముస్లింలు తమ ఇళ్లల్లో ఇలాంటి శుభకార్యాలు నిర్వహించుకోరు. ఇస్లాం మత సంరక్షించేందుకు, వ్యాప్తి చేసేందుకు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ మరణానికి సంతాపం తెలుపుతూ, హిందూ, ముస్లింలు పవిత్ర మొహర్రం పండుగ నిర్వహిస్తారు. ముస్లింలతో పాటు హిందువులు సైతం అధిక సంఖ్యలో మొహర్రం వేడుకలు నిర్వహించుకుంటారు.

## పూజారిని సన్మానించిన భక్తులు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో కోదండ రామాలయం పూజారి యోగేంద్ర చార్యులను ఘనంగా ఏకాదశి సందర్భంగా సన్మానించారు. దేవాలయానికి పూజారి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా భక్తులు సన్మానించారు .కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీను, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అంబటి వెంకటేశ్వరరావు, అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య, వెచ్చ మంగపతి రావు , చిన్న అప్పారావు, రౌతు అప్పారావు ,ఇమ్మడి కాశయ్య,ముత్తినేని వెంకటేశ్వరరావు, ఇమ్మడిశెట్టినారాయణ రావు, ఎనిశెట్టికృష్ణారావు , యరదేశిగోపాలరావు,కొల్లి వెంకటేశ్వరరావు, పరిటాల లక్ష్మణస్వామి, మాగం కొండలరావు, పరిటాల శ్రీను, ఆలస్యం శంకర్, కొత్త మాసు నరేష్ ,సిరిసాని బాబు, ఏసు గోపయ్య,పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ముత్యాల రమ ఎడపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**




ఎడపల్లి మండల నూతన ఎస్సైగా ముత్యాల రమ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఈ సందర్భంగా ఎస్సై రమ తెలిపారు.నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని వీఆర్ లో ఉన్న ముత్యాల రమ బదిలీపై ఎడపల్లికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై వంశీ కృష్ణారెడ్డిని నిజామాబాద్ వీఆర్‌కు బదిలీ చేశారు.

## 13న బాన్సువాడలో దుర్గామాత బోనాల పండుగ...

**టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:**



బాన్సువాడ డివిజన్ కేంద్రంలో ప్రతి ఏటా ఆషాడ మాసంలో నిర్వహించే దుర్గామాత బోనాల పండుగకు మంచి ప్రఖ్యాతి ఉంది అని ఆదివారం బాన్సువాడ గ్రామ పెద్దలు తెలిపారు. బాన్సా ్వడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో బోనాల పండుగను ఈనెల 13న నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, గ్రామంలో అన్ని కుల సంఘాల పెద్దలు, ఆదివారం నాడు చావడిలో నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. బాన్సువాడలో నిర్వహించే దుర్గామాత బోనాల పండుగకు చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. బోనాల పండుగ విజయవంతానికి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, అవసరము అన్ని మౌలిక వస్తువులు ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ గ్రామ పెద్దలు, అన్ని కుల సంఘాల అధ్యక్షులు, దుర్గామాత సంగమేశ్వర్ కాలనీ ఆలయ కమిటీ ప్రతినిధులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌కు సన్మానం

### సన్మానించిన కొత్త బాన్సువాడ ముది రాజ్ సంఘం ప్రతినిధులు...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎంపికైన ఆంధ్రజ్యోతి ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గం రిపోర్టర్ శ్యాంసుందర్ ఆదివారం నాడు కొత్త బాన్సువాడ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పూలమాల, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు .ఈ కార్యక్రమంలో కొత్త బాన్సువాడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ప్రతినిధులు కాశీరాం, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదిన వేడుకలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**

బాన్సువాడ డివిజన్ పరిధిలోని పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా తిమ్మనగర్ రోడ్ దగ్గర తమ అభిమాన నాయకుడు తోట లక్ష్మీ కాంతారావు కిఘనస్వాగతంపలికి అక్కడి నుండి సాయి గార్డెన్వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. గజమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో మ్మెల్యేని ఘనంగాసత్కరించారు. జన్మదిన వేడుకలలో ప్రజాప్రతినిధులు, కాంగ్రె స్పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేకంగాతయారు చేసిన భారీ కేకులను ఎమ్మెల్యే చేత కట్ చేయించి తమ అభిమాన నాయకుడికిజన్మదినశుభాకాంక్షలుతెలియజేశారు.కొందరుఅభిమానులు, కార్యకర్తలు ప్రత్యేకంగా తయారు చేయించిన ఫోటో ఫ్రేమ్ లనుఎమ్మెల్యేకిబహూకరించారు.ఈ వేడుకలలో కళాకారుల ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగానియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జన నాయకుడి జన్మదిన వేడుకలతో జుక్కల్ నియోజకవర్గం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనజన్మదినంజుక్కల్నియోజకవర్గ కాంగ్రెస్పార్టీనాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజల మధ్య జరుపుకోవడం చాలాసంతోషంగా ఉందని చెప్పారు.జుక్కల్ ప్రజలకు సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేస్తున్నాని అన్నారు.. నియోజకవర్గ ప్రజల దీవెనలు,



ఆశీస్సులు,ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకున్నారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు చేరవేస్తానని, ప్రతీ గ్రామానికి బీ.టీ రోడ్లు వేస్తానని భరోసా ఇచ్చారు.రేపు మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డినియోజకవర్గ పర్యటనకు విచ్చేసి పలుఅభివృద్ధి పనులకుశంకుస్థాపనలుచేస్తారని,అందరూ భారీ సంఖ్యలో పాల్గొని మంత్రికి కృతజ్ఞతలు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర విఠలేశ్వర స్వామి ఆలయంలో భజన కీర్తనలు



**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

సదాశివనగర్ మండల కేంద్రంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర, విఠలేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశిని పురస్కరించుకొని 12 గంటల పాటు భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాజయ్య, వేద పండితులు సంతోష్ కుమార్ శర్మ, సనాతన భజన మండలి సభ్యులు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో భక్తుల ఆర్థిక సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ డివిజన్ కేంద్రం పరిధిలోని కోట గల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తుల ఆర్థిక సహకారంతో సుమారు 50 వేల రూపాయలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆదివారం బాన్సువాడ పోలీస్ అధికారులు సీసీ కెమెరాల పనిని ప్రారంభించారు. ఈ మధ్యకాలంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో చోరీ జరిగింది .ఈ సంఘటన నుదృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి అమ్మవారి భక్తులకు సీసీ కెమెరాలు ప్రత్యేక అవసరాన్ని వివరించి, విరాళాలు సేకరించి, దానిని ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేశారు.అందుకుగాను ప్రత్యేకంగా విశాల హృదయంతో ఆర్థిక సహాయాన్ని అందించి సహకరించిన అమ్మవారి భక్తులకు శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలుతెలిపారు.విశ్వపాలని జగన్మాత కరుణాకటాక్షములు ఎల్లవేళలా వారిపై వారి కుటుంబ సభ్యులపై ఉండాలని శ్రీ కోట దుర్గమ్మ అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధుల పనితీరు పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం ఇలాగే అమ్మవారి సేవలు ముందుండాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## గొట్టిపర్తిలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని వేడుకలు

### 30 ఏళ్లు చట్టసభల్లో దళిత జాతి హక్కులను కాపాడిన మహనీయుడు

### తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**

తుంగతుర్తి మండల కేంద్రం గొట్టిపర్తి గ్రామంలో ఉన్నటువంటి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాపు జగ్జీవన్ రావ్, అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాస్తే బాబు జగ్జీవన్ రామ్ అట్టి రాజ్యాంగాన్ని 30 ఏళ్లుగా అణగారిన వర్గాల హక్కులకై చట్ట సభల్లో దళిత జాతి హక్కులను కాపాడిన వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అతిథి గౌరవ శ్రీ చింతకుంట్ల వెంకన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాల్గొని పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల అంబేద్కర్ పిఈటి గారు ఆటో యూనియన్ సభ్యులు కృష్ణ పాలడుగు వెంకన్న సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావు వర్ధంతి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త,ప్రముఖ ప్రజ్ఞాశాలి, దళిత, బహుజనుల హక్కుల కొరకు పోరాటం చేసిన గొప్ప నాయకుడు, పార్లమెంటేరియన్ చరిత్రలో ప్రపంచ రికార్డు సృష్టించి ఉప ప్రధానిగా ,వివిధ శాఖలలో దాదాపు 40 సంవత్సరాలు విశేష సేవలు అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ఆదివారం నాడు బాన్సువాడ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలగురించి కొనియాడారు ఆయన చూపిన బాటలో ప్రయాణించి దళితుల అభివృద్ధికి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మోచి కుల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మోచి గణేష్ ,జిల్లా అధికార ప్రతినిధి అంబిలిపూర్ రాజు తో పాటు ఎమ్మార్పీఎస్ బాన్సువాడ మండల కన్వీనర్ అప్పా బజార్ దొబ్బల గంగాధర్ ప్రతినిధులు మురగళ్ల శివకుమార్, దీపక్, బొంగు శీను, కత్తి గణేష్ ,మ్యాతరి పెద్దరాజు, కంతి నగేష్ తోపాటు తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల పౌరసరఫరాల శాఖ గోదాములో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో 12 వేల దరఖాస్తులు రాగా అర్హులందరికీ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, ఇసుక మాఫియా పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నీటి కరువు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్ వెల్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ క్రమంలో కోటపల్లి ప్రాంతానికి 5 బస్సులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సి.సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం 423 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 లక్షల రూపాయల సిఎస్ఆర్ (ఎస్సిసిఎల్) 2024- 25 నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. వన మహోత్సవం- 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలోని చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరై 44 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల వైశాల్యంలో మాత్రమే ఇంటిని నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకొని నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. మార్క్వెట్, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ఇతర నిర్మాణ దశలకు అనుగుణంగా లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల ఏర్పాటు, నిర్వహణ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ ప్రాంతానికి మంజూరు అయిన 4 ఆర్. టి. సి. బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రభుత్వం అధికారుల సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి లో ఘనంగా మొహరం పండుగ



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఆదివారం కులమతాలకు అతీతంగా సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులందరూ కలిసి, ఎంతో భక్తిశ్రద్ధలతో మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అద్భుతమైన మత సామరస్యం గ్రామాన్ని ఆదర్శంగా నిలబెట్టిందని వారు పేర్కొన్నారు. పెద్ద మల్లారెడ్డి గ్రామ ప్రజలు కాశీందుల పీర్ల పట్ల అపారమైన విశ్వాసం కలిగి ఉన్నారు. ఈ పీర్లను మొక్కుకుంటే కోరికలు నెరవేరుతాయని వారి ప్రగాఢ నమ్మకం అని,అందుకే ప్రతి సంవత్సరం, మొహరం సందర్భంగా ఆదివారం నాడు కాశీందుల పీర్ల సవారిని అత్యంత వైభవంగా నిర్వహిస్తాము అని తెలిపారు. ఈ సవారి కామారెడ్డి జిల్లాల్లోమరెక్కడా లేని విధంగా ప్రత్యేకంగా, భక్తిశ్రద్ధలతో జరుగుతుందని గ్రామస్తులు సగర్వంగా చెబుతున్నారు. ఈ వేడుకలు పెద్ద మల్లారెడ్డి గ్రామం యొక్క గొప్ప సంస్కృతిని, ప్రజల ఐక్యతను మరోసారి చాటిచెప్పాయి. ఈ కార్యక్రమం లో భక్తులు, పరిసరాల గ్రామాల ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దేవాలయంలో ఘనంగా తొలి ఏకాదశి ఉత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామములోని వేంచేసి ఉన్నటువంటి శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు పరివార పట్టాభి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో 6-07-2025 ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా స్వామి వారి కి అత్యంత వైభవంగా పంచామృతం, అభిషేకము ,అనంతరము తులసిదళార్చన చేయడం జరిగినది . ఆలయ అర్చకులు వి. యోగేంద్ర చార్యులు గారి ఆధ్వర్యంలో ఉత్సవాలు చేయడం జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి మంగళా శాసనములు పొందారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీను, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అంబటి వెంకటేశ్వరరావు, అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య, వెచ్చ మంగపతి రావు , చిన్న అప్పారావు, రౌతు అప్పారావు ,ఇమ్మడి కాశయ్య,ముత్తినేని వెంకటేశ్వరరావు,ఇమ్మడిశెట్టినారాయణ రావు, ఎనిశెట్టికృష్ణారావు , యరదేశి గోపాలరావు ,కొల్లి వెంకటేశ్వరరావు, పరిటాల లక్ష్మణస్వామి, మాగం కొండలరావు, పరిటాల శ్రీను, ఆలస్యం శంకర్, కొత్త మాసు నరేష్ ,సిరిసాని బాబు, ఏసు గోపయ్య,పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## నిర్మలకు నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచ సీపీఎం పార్టీ సానుభూతి పరురాలు బైరు నిర్మల మధ్యాహ్నం 3గం టలకు అనారోగ్యం వలన మరణించినారు. నిర్మల కు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన వారిలోసిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడు ఆలశ్యం రవి, మండల నాయకులు తోటకూరి వెంకటనరసయ్య గ్రామ కార్యదర్శులు కందరబోయిన కొండలరావు, రౌతు అప్పారావు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సిలివేరు సైదులు, పార్టీ సభ్యులు బైరు శ్రీరాములు, ఎరదేశి గోపాలరావు ,నల్లగొర్ల వెంకన్న, అనగాని ఎల్లయ్య, వేముల శ్రీనివాస్,మొహమ్మద్ మొదలైన వారుఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడుగా గుండ్ల ప్రవీణ్ మాదిగ

టైమ్స్ అఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం జొన్నలగడ్డ పుల్లారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గుండ్ల ప్రవీణ్ మాదిగ ఏకగ్రీవంగా ఏన్నపోవడం జరిగింది. కమిటీలో 15 మందికి చోటు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాపై నమ్మకం అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినందుకు కృష్ణ మాదిగ గారు ఏ పిలుపునిచ్చి ఉద్యమం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీందర్, మండల అధ్యక్షులు చిర్రా ఉపేందర్, హరికృష్ణ ,దిలీప్ అరుణ్ ప్రకాష్, రాజు, మురళి, వేణు, శ్రీను, తిరుపతి రావు, ప్రసన , కిశోర్,మహేష్ ,నాగరాజు , వెంకటేశ్వర్లు, సంగీతరావు,నాగరాజు, ప్రభుదాస్, యాకోబు అప్పారావు, తదితర్లు పాల్గోన్నారు.

# భీమారంలో ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి

**నివాళులర్పించిన బిజెపి మండల అధ్యక్షుడు శంకర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో ఆదివారం జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ ఆదేశాల మేరకు భీమారం బిజెపి మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు శంకర్ మాట్లాడు తూ..సమైఖ్య భారత వని కోసం గాను ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. పార్టీ శ్రేణులందరూ డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం గాను అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాడెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సెగ్గెం మల్లేష్, కార్యదర్శి తాటి సమ్మయ్య గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జీ కొమ్ము కుమార్ యాదవ్, ఓబీసీ నాయకులు ఆవిడపు సురేష్ లు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా పలుదేవాలయాల్లో ప్రత్యేక పూజలు

**భక్తజనంతో కిటకిటలాడిన దేవాలయాలు**






టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనితో దేవాలయాలలో హరినామస్మరణతో, బక్తులతోకిటకిట లాడాయి. మండల కేంద్రంలో గల శ్రీ సీతారామాంజనేయ దేవాలయం, మామిడిపల్లి శివారులో గల శ్రీ అపురూప వెంకటేశ్వర ఆలయంలో భక్తులు ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు భక్తులకు తొలి ఏకాదశి ప్రత్యేకత వివరించారు. మాక్లూర్ కేంద్రములోగల శ్రీఅయ్యప్ప సహిత ఆంజనేయ శివ పంచాయతనసహిత శ్రీ రుక్మిణి పాండురంగ విఠలేశ్వర ఆలయంలో స్థానికులు మందిర నిర్మాణకర్త నిజామాబాద్ అర్బన్ మాజీ ఎం ఎల్ ఎ బిగాల గణేష్ గుప్త కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలునిర్వహించి ప్రజలంతా సుఖసంతాలతో ఉండాలని ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. మధ్యాహ్నం నుండి భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ శాస్త్రి తొలి ఏకాదశి ప్రత్యేకతను భక్తులకు వివరించారు.ఆశాడ మాసంలో వచ్చే ఏకాదశిని తొలిఏకాదశని, హిందువులు ఇదేతొలి పండుగగా పరిగనిస్తారని తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ నిజాంబాద్ నేత ఆధ్వర్యంలో ఉచిత మేగా ఆరోగ్యశిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నిజాంబాద్ నేత విష్ణువర్ధన్ ఆ ధ్వర్యంలో, ఉచిత మేగా ఆరోగ్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఇ సందర్భంగా,ఇఎన్టి స్పెషలిస్ట్ డాక్టర్ కె.శుభాస్, ఎండి జనరల్ మెడిసిన్ డిఎం, కోర్డిలోజిస్ట్ డాక్టర్ కళ్యాణ్, కాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ కె. కార్తీక్,పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు అందించారు. షుగర్ టెస్ట్, బిపిటెస్ట్, మరియు ఇసిజి టెస్టులు, రోగానిర్ధనాలు నిర్వాహంచారు. రోగానిర్ధాన ఐన వ్యక్తులకు, వారివారి రోగాలకు సంబంధించిన మందులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొని వ్యాధి నిర్ధాణ టెస్టులుచెయించుకొన్నారు.



## చిన్నారికి ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఆలస్యం నాగేశ్వరరావు, రాధిక కుమార్తె ఓణీలు ఫంక్షన్స్ సందర్భంగా పలువురు ఆశీర్వచనాలు అందజేసినారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, ఎల్లంపల్లి చిన్న అప్పారావు, సిపిఎం పార్టీ కార్యదర్శి రైతు అప్పారావు, సిపిఎం నాయకులు ఆలస్యం రవి, టీవీ9 ఆలస్యం అప్పారావు,ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ బోడెపుడి కిరణ్ , ఆలస్యం శ్రీనివాసరావు, ఆలస్యం నాగేశ్వరరావు, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి ,ఆలస్యం శంకర్,ఆలస్యం పుల్లారావుతదితరులు పాల్గొన్నారు .

## నాగగోపి, నందకిషోర్ కుటుంబాన్ని పరామర్శించిన స్వేరోస్ అధ్యక్షులు శ్యాంసుందర్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం చిన్న మండవ గ్రామానికి చెందిన కాశిమల చిన్నవెంకటి సుభద్ర కుమారులు నిన్న శుక్రవారం సాయంత్రం చిన్నమండవ గ్రామ సమీపంలో ఉన్న మున్నేరులో పడి ప్రమాదశాత్తు మరణించారు. వారి మృతి పట్ల మదిర స్వేరోస్ టీం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యవ్వన కుమారులు కోల్పోవడం చాలా బాధాకర విషయం అని తెలియజేశారు. తల్లిదండ్రులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు చనిపోయిన పిల్లలకు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ యొక్క ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని , ప్రభుత్వాన్ని విన్నపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ అధ్యక్షులు శ్యాంసుందర్, స్వేరోస్ టీం కోప్పూరి నవీన్, చింతమల రవికుమార్ మాతంగి రాజేష్, బైర్ గోపి, ముస్తఫా పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
07-07-2025
7

# కార్మికుల నాలుగు లేబర్ కోడ్‌లను సవరించాలి

## ఈ సమ్మెతో కార్మిక వర్గం శక్తిని చాటుదాం- సిఐటియు

## పని గంటల పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జూలై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ నుండి మందమర్రి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించిన మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్యల ఆధ్వర్యంలో ర్యాలీని ఏఐసీడబ్ల్యుఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులకు ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను సవరించాలని కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయవద్దని పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, కార్మికుల చివరి ఐదమైన సమ్మె హక్కును తీసివేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, రైతులకు కనీసం మద్దతును ధరను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మిక కర్షకులందరూ కలిసి చేస్తున్న సమ్మెను సింగరేణిలోనూ విజయవంతం చేయాలని అన్నారు. బొగ్గు గనులు లేకపోతే మీదే కోల్ బెల్ట్ ప్రాంతం నిర్వీర్యం అవుతుందని పట్టణ వర్తక వ్యాపారులు కూడా ఈ సమ్మెపై ఆలోచించుకొని బందుకు మద్దతు తెలుపాలన్నారు. మరోవైపు పని వ్యతిరేకిస్తుంటే బిజెపి ప్రభుత్వం బాటలోనే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మేమేం తక్కువ కాదన్నట్లు 10 గంటలకు వరకు పని చేయి పని చేయించుకోవచ్చంటు జీవో విడుదల చేయడం సరైన నిర్ణయం కాదని పని గంటల పెంపును కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదని అన్నారు.మరోవైపు కార్మిక సంఘాలన్నీ ఇచ్చిన సమ్మెను వ్యతిరేకిస్తున్న బిఎంఎస్ రెండు లేబర్ కోడులను స్వాగతిస్తున్నామని మరో రెండింటిని వ్యతిరేకిస్తున్నామని చెబుతూనే కేంద్ర ప్రభుత్వానికి వంతపాటే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని కార్మికుల సైతం అర్థం చేసుకోవాలన్నారు మహిళలను భూగర్భంలో మూడు షిఫ్టుల్లో పని చేయించే విధంగా ఉద్యోగ భద్రత లేని ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ ఉద్యోగాలను సృష్టించబోతున్న మోడీ ప్రభుత్వంతోపాటు పని గంటల పెంపును తీసుకు వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేలా ఈ సమ్మె నిర్వహించాలని వారు కార్మికులను కోరారు. మందమరి బస్టాండ్ వద్ద కాంట్రాక్టు కార్మికుల సంఘం బైక్ ర్యాలీని చేరుకొని అందరూ కలిసి బస్టాండ్ బ్రిడ్జి వద్ద పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, శ్రీధర్, సురేష్, శ్రీకాంత్, రమేష్, చైతన్య రెడ్డి, సత్యనారాయణ, మహమ్మద్ తాజుద్దీన్, సయ్యద్.అమీర్, శ్రీనివాస్, నవీన్, సురేష్ లు పాల్గొన్నారు.

# తొలిఏకాదశి పర్వదినాన ఐనవోలు మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు

## ఆలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు

ఐనవోలు,జూలై6,టైమ్స్ ఆఫ్ వార్త:





ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు ఆదివారం తొలి ఏకాదశి పర్వదిన పండుగ సందర్భంగా ఆఖేరు వాగు నుండి కొత్త నీరు తీసుకు వచ్చి, శ్రీ మల్లిఖార్జున స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం ఐనవోలు, ఒంటిమామిడిపల్లి, చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు బిందెలతో నీళ్లను తీసుకొచ్చి, వర్షాలు కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని శ్రీ స్వామివారికి ఘటాభిషేకం నిర్వహించడం, దేవాలయ ఆవరణలోని శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయం నందు అమ్మవారిని శాకాంబరిగా వివిధ రకాల కూరగాయలతో అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారని ఆలయ ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధానార్చ కులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, అయినవోలు మధుకర్ శర్మ, వేద పారాయణదారులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక జోషి, అర్చకులు నందనం భానుప్రసాద్ శర్మ, నందనం మధుశర్మ, పాతర్లపాటి నరేష్ శర్మ, మడికొండ దేవేందర్, అర్చక, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# నిరుపయోగంగా మారిన గోదాం

- అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆవేదన
- పట్టించుకోని అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



స్థానిక సొసైటీ డైరెక్టర్ నెహ్రూ

గాంధారి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నూతనంగా నిర్మించిన గోదాం వినియోగంలోకి రాకపోవడమే ఇందుకు కారణమని స్థానిక సొసైటీ డైరెక్టర్ నెహ్రూ ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన విమర్శించారు. గాంధారి సొసైటీ పరిధిలోని నేరల్, చేద్మల్, చేద్మల్ తాండ, నాగ్లూర్ గ్రామాల రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో లేవు. నేరల్ తాండలో కొత్తగా నిర్మించిన ఉప-గోదాముకు ఎరువుల విక్రయానికి అవసరమైన లైసెన్స్ జారీ కాలేదు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ మాట్లాడుతూ.. ఒక వ్యవసాయ అధికారి ఉద్దేశపూర్వకంగా లైసెన్స్ జారీ ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ ఎరువుల వ్యాపారులతో కుమ్మక్కై, వారికి లబ్ధి చేకూర్చేందుకే ఈ విధంగా లైసెన్స్‌ను అడ్డుకుంటున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దీని ఫలితంగా, రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై టైమ్స్ ఆఫ్ వార్త వివరణ కోరగా మండల వ్యవసాయ అధికారి రాజలింగం స్పందించారు. కొత్త ఉప-గోదాముకు అనుమతులు మంజూరు చేసే అధికారం ఏడి (అగ్రికల్చర్ డివిజనల్ ఆఫీసర్) స్థాయి అధికారికి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తాను ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, లైసెన్స్ వీలైనంత త్వరగా మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అయితే, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి, తక్షణమే లైసెన్స్ మంజూరు చేసి, రైతులకు అందుబాటు ధరలో ఎరువులు లభించేలా చూడాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# ప్రశాంతంగా బిబికా ఆలం ఊరేగింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



మొహర్రం సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ఊరేగింపులు ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఊరేగింపు సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ చార్మినార్ వద్ద ఉండి బందోబస్తును పర్యవేక్షించారు. ఊరేగింపు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇచ్చారు. 10 రోజుల నుండి మొహర్రం సంతాప దినాలకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగర పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మూడు వేలమంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా పోలీసులు ముందస్తుగానే ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. బీబీ కా ఆలం భారీ ఊరేగింపు దబీర్‌పురా(దారుల్ షిఫా)లోని ఆషుర్‌ఖానా నుండి ప్రారంభమైంది. కర్ణాటక రాష్ట్రం నుండి తీసుకువచ్చిన లక్ష్మి ఏనుగుపై 'ఆలం'ను ఉంచి ఈ యాత్ర కొనసాగింది. అనంతరం ఊరేగింపు మూసీ నది ఒడ్డున ఉన్న మసీద్ -ఎ- ఇలాహీ, చాదర్‌ఘాట్ వద్ద ముగిసింది. నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాల సీనియర్ అధికారులతో కలిసి ఊరేగింపును పర్యవేక్షించారు. హైదరాబాద్ సిటీ పోలీసుల తరపున చార్మినార్ వద్ద ఆలంకు పూలమాలలు, దట్టీలు సమర్పించారు. బిబీకా ఆలం ఊరేగింపుకు 3,000 మందికి పైగా పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రత కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికలతో అన్ని చర్యలు చేపట్టారు. ఊరేగింపు ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన షియా కమ్యూనిటీ ప్రజలకు, నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నగర అదనపు పోలీస్ కమిషనర్ విక్రం సింగ్ మాన్, జాయింట్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్, డిసిపిలు రక్షిత కృష్ణ మూర్తి , స్నేహా మెహ్రాతో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తూ ఇద్దరు అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ సిబ్బంది ఆదివారం అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 2.109కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎపిలోని ప్రకాశం జిల్లాకు చెందిన శివసాయి అరకు నుంచి గంజాయి తీసుకుని వచ్చి నగరానికి చెందిన ప్రవీణ్, గణేష్‌తో అమ్మకాలు చేస్తున్నాడు. ఇద్దరు నిందితులు జూబ్లీహిల్స్ వెంకటగిరి కాలనీలో గంజాయి విక్రయిస్తుండగా ఎస్‌టిఎఫ్ ఎస్సై బాలరాజు, సిబ్బందికి సమాచారం వచ్చింది. వెంటనే అక్కడికి వచ్చిన ఎక్సైజ్ సిబ్బంది ఇద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి గంజాయి, బైక్, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కోసం నిందితులను జూబ్లీహిల్స్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు

# రైతులపై బావబామర్దుల కపట ప్రేమ

(మొదటి పేజీ తరువాయి)..



చర్యలను రైతన్నలు ఎప్పటికీ గుర్తించరని మంత్రి తుమ్మల తెలిపారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ మొట్టమొదటి ప్రాధాన్యత అని, దేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒకటిన్నర సంవత్సర కాలంలనే కోటి మూడు లక్షల కోట్ల రూపాయలు రైతు సంక్షేమానికి ఖర్చు చేసి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామని ఆయన వివరించారు. తమ ప్రభుత్వంలో రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు అందుతున్నాయని, పల్లెల్లో సంతోషం వెల్లివిరుస్తుంటే బిఆర్ఎస్ నాయకుల కళ్ళల్లో కారం కొట్టినట్లుగా ఉందన్నారు.

# కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా?

(మొదటి పేజీ తరువాయి)..



గత ఏడాది వానాకాలంతో పాటు ఇటీవలి యాసంగిలో దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేశారని చెప్పారు. గత వానాకాలంలో 66.7 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసి 153.5 లక్షల మెట్రి క్ టన్నుల ధాన్యం పండించారని, యాసంగిలో 60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తే.. 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించిన ఘనత తెలంగాణ రైతులదని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే ఒకే ఏడాదిలో 283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సాధించిన రికార్డు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందన్నారు. ప్రతి ఏడాది జూలై చివరిలో లేదా ఆగస్టు ఒకటో తేదీన కల్వకుర్తి పంపులను ప్రారంభించి వానాకాలం పంటలకు నీళ్లు అందిస్తారని, ఈసారీ అదే విధానం అమలవుతుందని ఆయన వెల్లడించారు.

# కాంగ్రెస్ గ్రూప్ రాజకీయాలకు తెర పడేనా??

(మొదటి పేజీ తరువాయి)..



పట్టణ, వార్డ్ స్థాయి లతో పాటు బూత్ స్థాయిలలో పార్టీని బలోపేతం చేస్తేనే ప్రభుత్వ%శీ% మనుగడ సాధిస్తుందని మీనాక్షి నటరాజన్ ఆకాంక్ష ఈ స్థాయిలలో ఆమె చేస్తున్న ప్రయత్నాలకు అడుగడుగునా గాక, రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న స్థితిగతులను ఏఐసిసికి ఎప్పటికప్పుడు చేరవేయడం జరుగుతుంది. ఈ పరిస్థితుల దృష్టిలో ఉంచుకొని అది ఇస్తాను పార్టీని గాడిలో పెట్టేందుకు సామాజిక న్యాయం సమరభేరి పేరిట హైదరాబాదులో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని అసమతి నేతలకు శృతి మెత్తగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

టిపిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ నియామకమై నాటినుండి పార్టీలో మేల్కొని ఉన్న పరిస్థితులను, గ్రూపు తగాదాలను పరిష్కరించకుండా, సీనియర్ నాయకుల డిమాండ్లను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లకుండా అధికారాన్ని కేంద్రీకృతం చేసుకున్న ముఖ్యమంత్రి తీసుకునే చర్యలకు వత్తాసు పలుకుతూ ఉండటంతో ఏఐసిసి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సమక్షంలో అసమ్మకి నిప్పురవ్వలు మరోమారు బహిర్గత కావడంతో టి పి సి సి అధ్యక్షుడు అసమర్థత ఎత్తిచూపిందని అది ఇస్తాను భావిస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

అంతేగాక టీపీసీసీని తన గుప్పట్లో పెట్టుకున్న ముఖ్యమంత్రి కోర్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకోవడంతో పార్టీకి అండగా ఉండాల్సిన ముస్లింలు, బిసి, వర్గాలలో అసమ్మతి పెరుగుతుందా లేదా అన్న విషయాన్ని టిపిసిసి పసిగట్టక పోవడం భవిష్యత్తులో పార్టీకి నష్టం ఏర్పడబోనున్నదని అధిష్టానం గ్రహించినట్లు సమాచారం. సామాజిక సమానత్వం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ లాంటి గుండెకాయ మైనార్టీ హరిజన గిరిజన వెనుకబడిన వర్గాల ఓటు బ్యాంకును ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిఉన్న నేతల నుండి కొంచెం ఉన్న ప్రమాదం తొలగించేందుకు టి పి సి సి నవమాత్రపు చర్యలు చేపట్టకుండా, 2023 లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేసిన నాయకులను గుర్తించి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు కోరుతున్నారు. అంతేగాక అధికార దర్పం కోసం, వారి వ్యాపారాల సంరక్షణ కోసం, బిజెపి నాయకత్వంతో అంతర్గత ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీలో చేరిన పచ్చ రంగు నాయకులు, గులాబీ రంగు నాయకులను గుర్తించకపోతే భవిష్యత్తులో నష్టపోయేది కాంగ్రెస్ పార్టీ ఏ.. ఈ విషయాన్ని టిపిసిసి గ్రహించకుండా వ్యవహరిస్తే తెలంగాణ ప్రభావం దక్షిణ రాష్ట్రాల పై పడే అవకాశం మెండుగా ఉంటుందని రాజకీయ పండితులు భావిస్తున్నారు.